ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.19.09.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సవరించిన GST రేట్లు సోమవారం నుండి అమలులోకి రానున్న నేపథ్యంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ శాఖ సూచనలు జారీ చేసింది.
2. విద్యా వ్యవస్థను మరింత ఆధునీకరించడానికి, ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు.
3. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో రెండు రోజుల పాటు పర్యటిస్తున్నారు.
4. ఆసియా కప్ టీ20 క్రికెట్‌లో భాగంగా అబుదాబిలో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక ఆరు వికెట్ల తేడాతో అఫ్ఘనిస్తాన్‌ను ఓడించి సూపర్ ఫోర్ లోకి ప్రవేశించింది.

---------------------

**GST-ADVISORY**

సవరించిన GST రేట్లు సోమవారం నుండి అమలులోకి రానున్న నేపథ్యంలో వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ కొన్ని సూచనలు జారీ చేసింది. తయారీదారులు, ప్యాకర్లు, దిగుమతిదారులు ఈ నెల 22వ తేదీకి ముందు తయారు చేయబడిన, అమ్ముడుపోని ప్యాకేజీలపై అదనపు సవరించిన ధర స్టిక్కర్లను అతికించవచ్చు. సవరించిన ధరలను ప్రకటించాలనుకునే కంపెనీలకు ఇది పూర్తిగా ఐచ్ఛికమని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. GST సవరణకు ముందు ముద్రించిన పాత ప్యాకేజింగ్ మెటీరియల్ లేదా రేపర్‌లను మార్చి 2026 వరకు లేదా ఆ స్టాక్ అయిపోయే వరకు ఉపయోగించడానికి కూడా అనుమతిస్తారు.

**NSD**

------------------------------

**PIYUSH GOYAL-UAE VISIT**

వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను బలోపేతం చేయడం, విద్య, సాంకేతికత, అభివృద్ధి చెందుతున్న రంగాలలో సహకారాన్ని విస్తరించడం లక్ష్యంగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో రెండు రోజుల పాటు పర్యటిస్తున్నారు. భారత్-యుఎఇ ఉన్నతస్థాయి సంయుక్త పెట్టుబడుల టాస్క్ ఫోర్స్ పై సమావేశానికి - అబుదాబి ఇన్వెస్ట్ మెంట్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ - షేక్ హమెద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో కలిసి - గోయల్ అధ్యక్షత వహించారు. గత మూడు సంవత్సరాలలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్ల సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం CEPA పురోగతిపై సమీక్షించారు. రాబోయే మూడు సంవత్సరాలకు మరో 100 బిలియన్ డాలర్ల కొత్త లక్ష్యాన్ని కూడా నిర్దేశించారు.

**NSD**

------------------------------

**VAISHNAW-AI**

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ DPDP నియమాలను ఖరారు చేసి, ప్రచురణకు సిద్ధంగా ఉంచామని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార, సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇండియా AI ఇంపాక్ట్ సదస్సు 2026 లోగోను ప్రారంభిస్తూ మంత్రి ఈ సంగతి చెప్పారు. ఈ మొత్తం ప్రణాళికను రూపొందించడానికి చాలా కాలం పాటు 3 వేలకు పైగా సంప్రదింపులు జరిగాయని మంత్రి తెలియజేశారు.భారత్ లో ప్రస్తుతం 38 వేల GPUలు ఉన్నాయని, సమీప భవిష్యత్తులో మరిన్ని GPUలు అందుబాటులోకి వస్తాయని వైష్ణవ్ పేర్కొన్నారు. దేశంలో AI మిషన్ మంచి పురోగతి సాధించిందని, వచ్చే ఏడాది భారత్ AI ఇంపాక్ట్ సదస్సును నిర్వహిస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సదస్సును ప్రారంభిస్తారని, వివిధ దేశాల నుండి అనేక మంది ప్రభుత్వాధినేతలు ఇందులో పాల్గొంటారని వైష్ణవ్ తెలియజేశారు.

**BYTE- ASHWINI VAISHNAW**

**NSD**

------------------------------

**AMIT SHAH-BEGUSARAI**

గత 11 సంవత్సరాలలో బీహార్ రాష్ట్రానికి అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఎన్డీఏ ప్రభుత్వం 14.85 లక్షల కోట్ల రూపాయలకు పైగా సహాయం అందించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. రాష్ట్రంలోని బెగుసరాయ్‌లో నిన్న జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో అమిత్ షా ప్రసంగిస్తూ, 2004 నుండి 2014 వరకు యుపిఎ ప్రభుత్వ హయాంలో బీహార్‌కు కేవలం 2.80 లక్షల కోట్ల రూపాయలు మాత్రమే అందాయని ఆయన అన్నారు. ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా ప్రచారంపై రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని అమిత్ షా ఆరోపించారు. ఓటర్ల జాబితా నుండి ఏ భారతీయ పౌరుడి పేరును తొలగించబోమని ఆయన స్పష్టం చేశారు. దేశంలోకి చొరబడిన వారి నుంచి ఓటర్ల జాబితాను రక్షించడానికి ఈ ప్రత్యేక సవరణ ఒక ప్రక్రియ అని అమిత్ షా అన్నారు.

**S/B AMITH SHAH**

**NSD**

------------------------------

**DHARMENDRA - NEP 2020**

పాఠశాల విద్యలో జాతీయ విద్యా విధానం NEP 2020 అమలుపై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యా వ్యవస్థను మరింత ఆధునీకరించడానికి, విద్యార్థులు మరింత ఆనందంగా అభ్యాసంపై దృష్టి కేంద్రీకరించేలా చేసేందుకు మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని సామాజిక మాధ్యమ పోస్టులో మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయి పాఠశాల విద్యను మంత్రిత్వ శాఖ అందిస్తుందని, పిల్లలు వికసిత్ భారత్, సమృద్ధి భారత్‌కు వర్తమాన ప్రతికలని, అందువల్ల ప్రతి విద్యార్థి NEP 2020 నుంచి ప్రయోజనం పొందాలని మంత్రి అన్నారు.

**NSD**

------------------------------

**BJP - RAHUL GANDHI**

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ పై పదే పదే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బిజెపి ఆరోపించింది. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకుడు అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ... ఏ సభ్యుడైనా ఆన్‌లైన్‌లో ఓట్ల తొలగింపు చేయలేరని కమిషన్ స్పష్టంగా చెప్పిందని అన్నారు. టూల్‌కిట్‌ల సహాయంతో రాహుల్ గాంధీ రాజ్యాంగ సంస్థలను ప్రశ్నిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ పక్షపాతం లేకుండా పనిచేస్తోందని, రాహుల్ గాంధీ మాత్రం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు.

**S/B ANURAG TAKUR**

**NSD**

------------------------------

**PUNJAB - JITENDER SINGH**

జమ్మూ కశ్మీర్ లోని కథువా జిల్లాలో ఉఝ్ నది బహుళార్ధసాధక ప్రాజెక్టు పునరుద్ధరణ పంజాబ్, జమ్మూ కాశ్మీర్‌లకు సరిహద్దు చొరబాట్లను అరికట్టడంతో సహా అనేక విధాలుగా సహాయపడుతుందని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత, సింధు జల ఒప్పందం ప్రకారం దీర్ఘకాలిక నీటి కొరతను పరిష్కరించడానికి మన దేశానికి కేటాయించిన రావి, బియాస్, సట్లూజ్ వంటి తూర్పు నదుల జలాల వినియోగాన్ని పెంచుతుందని ఆయన అన్నారు. దీని ద్వారా పంజాబ్‌లోని గురుదాస్‌పూర్, పఠాన్‌కోట్, జమ్మూ కాశ్మీర్‌లోని సాంబా, కథువాలలో దాదాపు 90 వేల హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు లభిస్తుందని అన్నారు.

**NSD**

------------------------------

**CRICKET- ASIA CUP**

ఆసియా కప్ టీ20 క్రికెట్‌లో భాగంగా అబుదాబిలో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక ఆరు వికెట్ల తేడాతో అఫ్ఘనిస్తాన్‌ను ఓడించి సూపర్ ఫోర్ లోకి ప్రవేశించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన అఫ్ఘనిస్తాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 169 పరుగులు చేసింది. 170 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంక 6 వికెట్లు, 8 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. కుసల్ మెండిస్ 74 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఈ విజయంతో గ్రూప్ బిలో శ్రీలంక అగ్రస్థానంలో ఉండగా, బంగ్లాదేశ్ రెండో స్థానంలో ఉంది. కాగా ఈరోజు అబుదాబిలోని షేక్ జాయెద్ స్టేడియంలో జరిగే చివరి గ్రూప్ ఎ మ్యాచ్ లో భారత్, ఒమన్‌తో తలపడుతుమంది. ఈ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

------------------------------

**IMD WEATHER**

ఈశాన్య రాష్ట్రాలు, బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లోని దక్షిణ రాష్ట్రాలలో ఇదే పరిస్థితి ఉంటుందని తెలియజేసింది. అండమాన్ నికోబార్ దీవులలో వచ్చే నాలుగు నుండి ఐదు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

------------------------------

**SJ** **MP-I**
**19.09.2025**
**DHARMENDRA - NEP 2020**

Union Education Minister Dharmendra Pradhan held a review meeting on the implementation of National Education Policy (NEP) 2020 in school education. In a social media post, Mr Pradhan said that the Ministry is

committed to modernize the education system, make learning more joyful and student-centric. He added that the Ministry will provide world-class school education to children of the nation. He further said children are the drivers of Viksit and Samridhh Bharat, therefore every student should benefit from the far-reaching impact of NEP 2020.

**<><>ARZOO/AKSHIT/0458/ HRS**

**SJ** **MP-I**

**19.09.2025**

**VAISHNAW-AI**

Union Minister for Electronics and Information and Technology Ashwini Vaishnaw has said Digital Personal Data Protection (DPDP) rules are finalized and set for publication in coming days. The minister said this while launching the logo and key activities for the India AI Impact Summit 2026. He informed that more than 3,000 consultations were held over a very long period to come up with this entire framework.

**BYTE- ASHWINI VAISHNAW**

**https://x.com/ians_india/status/1968657971912773978**

Mr. Vaishnaw stated that India has 38 thousand GPUs right now and more GPUs will be available in the near future. The Minister informed that the expansion of more than 500 Data and AI Labs will pave the way for inclusive growth, democratized technology, and global leadership in AI and electronics. The Minister further highlighted that AI mission has made good progress in the country and the mission is taking good shape to provide AI facilities to various sectors of the country. The Minister said that next year India will be hosting the AI impact summit. Mr Vaishnaw said that Prime Minister Narendra Modi will inaugurate the summit, and many heads of government from different countries will be joining it.

**CB/AKSHIT/AMAN/0451/**

**S N DAS :: SUSHMA** **NP-II** **18.09.2025**

**CRICKET- ASIA CUP**

In Asia Cup T20 cricket, Sri Lanka stormed into the Super Four stage defeating Afghanistan by six wickets in Abu Dhabi today. Chasing 170 for win, Sri Lanka overhauled the target with 6 wickets in hand and 8 balls to spare. Earlier, Afghanistan scored 169 for 8 in stipulated 20 overs. Kusal

Mendis's dazzling unbeaten 74 off 52 balls and Nuwan Thushara's 4 wicket haul helped Sri Lanka to register a convincing win over Afghanistan. Nabi's brilliant 60 off 22 for Afghanistan went in vein. Kusal Mendis was adjudged player of the match.

With this win, Sri Lanka topped Group B while Bangladesh too advanced to the next stage with two wins from three games. Tomorrow, India will face Oman in their final group A clash at Sheikh Zayed Stadium in Abu Dhabi. The match will begin at eight in the evening.

**<><>NET/TV/0215 HRS**

**S N DAS :: SUSHMA NP-II**
**18.09.2025**
**PIYUSH GOYAL-UAE VISIT**

Union Commerce and Industry Minister Piyush Goyal today began a two-day visit to the United Arab Emirates aimed at strengthening trade and investment ties, while expanding collaboration in education, technology, and emerging sectors.

Mr Goyal co-chaired the 13th meeting of the India-UAE High-Level Joint Task Force on Investments with the Managing Director of the Abu Dhabi Investment Authority Sheikh Hamed bin Zayed Al Nahyan. The UAE delegation included Minister of Foreign Trade Dr. Thani bin Ahmed Al Zeyoudi, Chairman of the Abu Dhabi Department of Economic Development Ahmed Jassim Al Zaabi and senior officials. India was represented by Ambassador Sunjay Sudhir and officials from key ministries and agencies, including the Department for Promotion of Industry and Internal Trade, Ministry of Food Processing, Ports and Shipping, Health, Reserve Bank of India, NPCI, and Invest India.

Talks reviewed the progress of the Comprehensive Economic Partnership Agreement (CEPA), which has lifted bilateral trade close to 100 billion dollar in the past three years. Non-oil, non-precious metals trade currently stands at 55 billion dollar, with a new target of 100 billion dollar set for the next three years. In the first half of 2025 alone, bilateral non-oil trade rose 34 per cent year-on-year to nearly 38 billion dollar.

The two sides also assessed investment projects, including Bharat Mart, a 2.7 million square foot facility in Dubai's Jebel Ali Free Zone that

will enable Indian exporters to showcase products globally. Future cooperation was identified in sectors such as maritime, space, defense and aerospace, data centers, pharmaceuticals, food processing, fisheries, textiles, leather, and home decor. Discussions extended to exploring joint initiatives in Africa and Central Asia, combining India's skilled workforce with UAE's financial strength.

**<><>VINOD KUMAR/DUBAI/MAIL/0115 HRS**

**BJP - RAHUL GANDHI**

The BJP has accused Congress leader Rahul Gandhi of repeatedly making incorrect and baseless allegations against the Election Commission. Addressing a press conference at Party headquarters in New Delhi, Senior BJP leader Anurag Thakur said that the Commission has clearly stated that no deletion of votes can be done online by any member. He alleged that by taking help from toolkits, Mr Gandhi constantly questions and undermines the constitutional institutions. Mr Thakur asserted that the Election Commission is functioning without bias and alleged that Mr Gandhi is weakening democracy and misleading citizens.

(**Byte - Anurag Thakur)**

**AMIT SHAH-BEGUSARAI**

Senior BJP leader and Union Home Minister Amit Shah today said that the NDA government has provided Bihar with assistance of more than 14.85 lakh crore rupees over the past 11 years for development projects and works. Addressing a meeting of BJP leaders and workers in Begusarai, he said that during the UPA government's tenure from 2004 to 2014, Bihar had received only 2.80 lakh crore rupees. Mr. Shah said that the Rashtriya Janata Dal and the Congress are trying to mislead people over the Special Intensive Revision (SIR) campaign. He clarified that the name of no Indian citizen will be removed from the voter list. Mr. Shah said that the SIR is an exercise to free the electoral rolls from infiltrators.

The senior BJP leader asserted that infiltrators will not be allowed to vote under any circumstances, as this is the BJP's firm commitment. He further said that RJD and Congress, due to their vote-bank politics, are opposing the removal of infiltrators from the electoral rolls. Earlier in the day, Mr. Shah arrived in Begusarai, where he participated in a meeting

held at the Refinery Township ground. Besides Begusarai, leaders and workers from a total of 10 districts-Patna Rural, Patna Metropolitan, Barh, Nalanda, Sheikhpura, Munger, Jamui, Lakhisarai, and Khagaria-also attended.

## PUNJAB - JITENDER SINGH

Union Minister of State in the Prime Minister's Office, Dr Jitendra Singh said that the revival of Ujh River Multipurpose Project in Kathua district would benefit Punjab and Jammu and Kashmir in many ways including curbing cross-border infiltration.

He said after the completion of the project, it would enhance utilization of waters of Eastern Rivers like Ravi, Beas and Sutlej, allotted to India as per the Indus Water Treaty to address chronic water shortages. He said this would facilitate irrigation of nearly 90,000 hectares of agricultural land in Gurdaspur and Pathankot in Punjab and Samba and Kathua in Jammu and Kashmir.

Dr Singh said that at present, the uncontrolled flow of water is causing damage to farmland and BSF establishments during natural disasters like the recent spate of floods in Punjab. At the same time, it is also providing vulnerable entry points for infiltration.

The Minister was speaking to media during his visit to the flood-hit parts of Pathankot on the second day of his tour to the affected areas. He visited some affected villages in Pathankot and met the flood victims. He assured that compensation would be provided for damages suffered by their houses and shops.

## IMD WEATHER

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall at isolated places over Parts of Northeastern states, Bihar, Uttar Pradesh, Uttarakhand, Madhya Maharashtra and Sub Himalayan West Bengal during the next two to three days. Similar conditions are expected over Southern states over Andhra Pradesh, Coastal Karnataka, Kerala, Tamil Nadu, Puducherry and Karaikal till tomorrow. The Met Department has also predicted thunderstorms accompanied with lightning and gusty winds at isolated places over Andaman and Nicobar Islands for next five to six days.